
నూతనంగా నిర్మించిన డ్రైనేజీ


అందంగా అంతర్గత సీసీ రోడ్


గ్రామంలో నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్

# అభివృద్ధి పథంలో కమ్మర్‌గాం

- అందంగా అంతర్గత సీసీ రోడ్లు
- పెద్దవాగుపై వంతెన నిర్మాణం
- 22 లక్షల రూపాయలతో రైతు వేదిక నిర్మాణం
- పూర్తైన శ్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనం,సెగ్రిగేషన్ షెడ్
- ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కృషితో అభివృద్ధి
- సంతోషం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



పూర్తైన శ్మశాన వాటిక


గ్రామంలో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్

పెంచికల్ పేట్, నవంబర్ 11: మండలంలోని కమ్మర్‌గాం గ్రామం అభివృద్ధిపథంలో దుసుకెళ్తున్నది. అర్హులదరికీ ప్రభుత్వ పథకాలు అమలు, నిధులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారు. గ్రామంలో మొత్తం 320 కుటుంబాలు (1200) జనాభా నివసిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిస్తున్న నిధులు, సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రత్యేక కృషి గ్రామస్తుల సహకారంతో సర్పంచ్,పంచాయతీ కార్యదర్శి గ్రామంలో అభివృద్ధి పనులను చేపడుతున్నారు. వాటికి తోడు అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తున్నారు. గ్రామంలో 120 మంది ఆసరా పెన్షన్లు అందుకుంటున్నారు. గ్రామాభివృద్ధికి డ్రైనేజీలు 2 లక్షల, కల్వర్టులు 2లక్షలు, అంతర్గత మరమ్మతులకు మొరం రోడ్లు 10 లక్షలు, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి 20, 2మిషన్ భగీరథ మంచినీటి వాటర్ ట్యాంకులు, కార్యాలయాలకు మరుగుదొడ్లకు 1 లక్షల రూపాయలు, కల్యాణలక్ష్మి ద్వారా 28 మందికి లబ్ది, దళిత బంధు 01 గురుకి 10 లక్షలు, బీసీ బంధు పథకం ద్వారా ఇద్దరికి 2 లక్షల రూపాయలు అందాయి. 22 లక్షల రూపాయలతో రైతుల సమస్యలను పరిష్కరించేందుకు రైతు వేదిక సైతం ఇక్కడే నిర్మించారు. రైతు బీమా 5 గురికి రూ.25 లక్షలు,ప్రతి సంవత్సరం రైతు బంధు సాయం కింద 290 మంది రైతులకు రూ. 39, 36,175లు అందజేస్తోంది. గ్రామ సమీపాన17 కోట్ల 73 లక్షలతో పెద్దవాగుపై వంతెన నిర్మాణం పూర్తి చేశారు. దీంతో గిరిజన గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యంతో పాటు రోడ్డుకు ఇరువైపులా భూములకు ఏకంగా 2 లక్షల నుంచి నుంచి 20 లక్షల వరకు భూముల ధరలు పెరగడంతో రైతులు స్వతంత్రం వచ్చి 75సంవత్సరాలు పూర్తైన ఏ ప్రభుత్వం చేయలేని పనిని మారుమూల గిరిజన గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించాలని దృఢ సంకల్పంతో సీఎం కేసీఆర్ వంతెన నిర్మాణం చేపట్టడం ద్వారా మహారాష్ట్ర నుంచి మంచిర్యాల వరకు రవాణా సౌకర్యం ఏర్పాటైంది. గ్రామంలో సంక్షేమ పథకాలు సద్వినియోగంతో గ్రామం అభివృద్ధి పథకంలో పరుగులు పెడుతోంది. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో పల్లె ప్రకృతి వనం గ్రామ ప్రారంభంలో ఏర్పాటు చేయడంతో ఏపుగా మొక్కలు పెరగడంతో ఆహ్లాదకరమైన వాతావరణం కనిపిస్తున్నది. మరోవైపు రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు, పాఠశాలలు కార్యాలయాల్లో నాటిన మొక్కలు ఏపుగా పెరిగి పచ్చని తోరణాలను తలపిస్తున్నాయి.

### ప్రధాన రోడ్డు సౌకర్యం కల్పించాలి..



అగర్‌గూడ నుంచి కమ్మర్ గాం వరకు బీటీ రోడ్డు లేదు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కృషితో మంచి మొరం రోడ్డు వేశారు. వర్షాకాలం ఇబ్బం ది అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం బీటీ రోడ్డు మంజూరు చేసింది. కానీ ఫారెస్టు సమస్య వల్ల ప్రధాన రోడ్డు సమస్య పరిష్కారం కావడం లేదు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రత్యేక దృష్టి సారించి ప్రధాన రోడ్డు సమస్యను తీర్చాలి. బీటీ రోడ్డు పూర్తి చేస్తే ఈ గిరిజన గ్రామాల ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గుండెల్లో పెట్టుకుంటాం.

**- అన్నాజీ ,యువకుడు, కమ్మర్ గాం**

### ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు..



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాడు. ఆసరా, రైతుబంధు ,రైతు బీమా, రైతులకు ఉచిత కరెంటు, ఉచిత విత్తనాలు ,ఎరువులపై రాయితీ, రుణమాఫీ, కల్యాణ లక్ష్మి, బీసీ బంధు ,దళిత బంధు ఇలా ప్రతి ఇంటికి ఏదో ఒక పథకాన్ని అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటాం.

**- కర్వేత మధునయ్య , రైతు కమ్మర్ గాం**

### అందరి సహకారంతోనే గ్రామాభివృద్ధి..



గ్రామస్తులు ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతోనే గ్రామ అభివృద్ధి ముందుకు తీసుకపోగలుగుతున్నాం. గ్రామంలో శ్మశాన వాటిక, సెగ్రిగేషన్ షెడ్డు ,పల్లె ప్రకృతి వనం,సీసీ రోడ్లు, డ్రైనేజీలు పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చాం.అర్హులదరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నాం. గ్రామ ప్రధాన రహదారికి ఇరువైపులా ఏపుగా మొక్కలు పెరిగాయి. సమష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యమవుతున్నది.

**పోర్తేట్టి మధునయ్య, సర్పంచ్, కమ్మర్ గాం**


కౌటాల: విర్దండి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## గడపగడపకూ బీఆర్ఎస్ ప్రచారం

సిర్పూర్(టీ), నవంబర్ 11 : సిర్పూర్(టీ) నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్పను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గడపగడపకూ మండల బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం మండల బీఆర్ఎస్ నాయకులు మండలంలోని అచ్చెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కోనేరు కోనప్ప తనయుడు కోనేరు వంశీ ఇంటింటికీ తిరుగూతూ ఎమ్మెల్యేగా కోనప్పను గెలిపించాలని కోరారు. అదేవిధంగా శనివారం మండల కేంద్రంలోని సిర్పూర్(టీ) వారసంతలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్క వ్యాపారి దగ్గరికి వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరించి, ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో కీజర్‌హుస్సేన్, యాదగిరి బ్రహ్మయ్య, ఈర్త సత్యనారాయణ, సుహేల్ అహ్మద్, అఖీల్, బోమ్మన శ్రీనివాస్, ప్రసాద్, శ్రీకాంత్, మొయిజ్ తదితరులు పాల్గొన్నారు.

- **కౌటాలలో..**

కౌటాల, నవంబర్ 11: బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆదె వసంత్‌రావు మండలంలోని విర్దండి, గుండాయిపేట, తుమ్మిహట్టి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. మన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే రాబోయే ఎన్నికల్లో తప్పకుండా బీఆర్ఎస్‌కి ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్పను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పొందుతున్నారని, వాటిని మరింత పొందాలంటే తప్పకుండా కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఆయన వెంట విర్దండి సర్పంచ్ మడావి రేణుక, గుండాయిపేట ఉపసర్పంచ్ లహాంచుపటేల్, బీఆర్ఎస్ నాయకులు మధుకర్, బాలాజీ, నాందేవ్, అశోక్, రాంచందర్, సంతోష్, నాందేవ్, కాళీదాస్, నానాజీ, వసంత్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు..

## ముమ్మరంగా వరికోతలు


దహెగాం: లగ్గాంలో హార్వెస్టర్‌తో వరికోస్తున్న రైతులు

దహెగాం, నవంబర్ 11: మండలంలో ముమ్మరంగా రైతులు వరికోతలు చేపట్టారు. మండలంలో ప్రధానంగా రైతులు ప్రభుత్వం అందించే 24 గంటల ఉచిత విద్యుత్‌ను ఉపయోగించుకొని బోర్ల ద్వారా వరి సాగు చేస్తున్నారు. ఖరీఫ్ సాగులో సుమారుగా 6వేల ఎకరాల్లో వరిపంటను సాగు చేయగా పంట ప్రస్తుతం కోత దశకు వచ్చింది. హార్వెస్టర్లతో వరి కోతను చేపడుతున్నారు. మండలంలోని లగ్గాం,దహెగాం,కమ్మర్‌పల్లి, చౌక, ఒడ్డుగూడతో పాటు పలు పంచాయతీల్లో రైతులు వరి కోతలు చేపట్టారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయ సాధనకు కృషి చేయాలి

జైనూర్ నవంబర్ 11 : స్వాతంత్ర సమరయోధుడు, భారతరత్న, తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏంఏఆజాద్ యువజన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అసద్ అలీ, మండల కో ఆప్షన్ సభ్యుడు ఫిరోజ్‌ఖాన్‌లు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చౌరస్తా వద్ద మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని నివాళులర్పించారు. ముందుగా సామూహికంగా ప్రార్థనలు చేసి దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహోన్నతుల కృషిని కొనియాడారు. స్వాతంత్ర సమరంలో, భారత రాజ్యాంగ కమిటీలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ కృషి మరువలేనిదన్నారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ దేశ అత్యున్నత భారతరత్న పురస్కారం లభించిందన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో విద్యాభివృద్ధికి కృషి చేశారని, తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రిగా చేసిన సేవలు మరువలేనివన్నారు. దీంతో ఆ మహనీయుడి జయంతి రోజున జాతీయ అభివృద్ధి దినోత్సవం, ఉర్దూ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. నేటి యువత ఆజాద్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇక్కడ ఎంపీటీసీ హైమద్‌ఖాన్, ఉపసర్పంచ్ షేక్‌అబ్బు, సన్‌రైజ్ ఫౌండేషన్ ఆసిఫాబా ద్ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ముజాహిద్, ఫౌం డేషన్ మండల కార్యదర్శి నదీమ్, ఇస్మాయిల్, షేక్ హైదర్ రహీమ్, ఇబ్రహీం, ఖయ్యూమ్, మజర్, సద్దం, రియాజ్, నాజిం, హాఫిజ్ అమీర్ ఉన్నారు.


మౌలానా అబుల్ కలాం ఆజాద్ చౌక్ వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు